**2007**వ సంవత్సరం. అక్టోబర్ నెల. విజయనగరం జిల్లా గుమ్మలక్ష్మీపురం శివార్లలోని ఓ పల్లెటూరు.

''నాన్నా..నాన్నా...''

''ఏటిరా?.. ఏటయిందిరా?''

''ఏనుగులు.. ఏనుగులు..''

''ఏటి? ఏనుగులా?.. ఎక్కడరా?..''

''అదే, మన పెద్దబుగత రాందాసుగారి చెరుకుతోటలో పడి తొక్కేస్తున్నాయి..''

''నీకేం మతి సెడిందేట్రా? పెద్ద పందుల్ని చూసి జడుసుకునుంటావు..''

''కాదు నాన్న.. ఏనుగులే.. మనగుడిసెంత ఎత్తులో వున్నాయి.. నాకు భయంవేసి లగెత్తుకొచ్చీశాను..''



# గజం నిజం. పలాయనం మిథ్య

## ద్విభాష్యం రాజేశ్వరరావు

''ఇంతకీ, గొర్రెలెక్కడరా.. ఆటినొగ్గేసి చక్కావచ్చావా?''

''అయ్యింకా మేస్తన్నాయి.. నేనొక్కడినీ ఎళ్ళలేను.. నువ్వురా.. గొర్రెల్ని తోలుకొద్దాం..''

''నువ్వొర్తి బెదురు గొడ్డెధవ్విరా.. సరే, పద. లగెత్తు..''

''అయిగో.. ఆ కొండవారసూడు!.. అయి ఏనుగులేనా?..''

''అవున్రోయ్.. ఏనుగులేరా!.. అయ్యయ్యో.. చెరుకుపొలం అంతా తొక్కేస్తున్నాయిరా.. నువ్వు ఇంటికిపో.. గొర్రెల సంగతి నే జూస్తాలే!''

***

''రాందాసు బాబూ.. రాందాసు బాబూ..''

''ఏట్రా? అలా రొప్పుతూ వస్తున్నావ్? ఏటయిందిరా ఎర్రన్నా?''

''తవరి సెరుకుతోటలో ఏనుగులు పడి తొక్కేస్తున్నాయి..''

''తాగొచ్చేవేట్రా? చెరుకుతోటలో ఏనుగులేట్రా?''

''బాబూ.. సత్తెపెమాణికంగా సెబుతున్నాను.. ఆరేడు ఏనుగుల మంద సెరుకుతోటలో పడ్డాయి..''

''పాతికేళ్లుగా ఈ వూళ్ళో వుంటున్నాను. ఎప్పుడూ ఏనుగుల్ని చూడలేదురా''

''బాబూ.. తవరి చెరుకు కళ్ళంలో ఏనుగులు పడ్డాయి..''

''ఇనండి బాబూ.. ఈరిగాడు కూడా చూసేడు..''

''అరేయ్... పకీరుగాణ్ణి, యేసోబును పిలుచుకురా!.. రచ్చబండ దగ్గరున్నారు. పాలేళ్ళు కనిపిస్తే కర్రలు, ఈటెలు పట్టుకురమ్మని చెప్పండి.. డప్పు సూరిగాడికి కబురు చెప్పాలిరా.. చప్పుడు చేస్తే అవి పారిపోతాయి.. పదండ్రా.. నేనూ వస్తున్నా.. మీరు పరుగెత్తండి..''

***

''పదండ్రా.. పదండ్రా.. రాందాసు గారి పొలంలో ఏనుగులు పడ్డాయిట..''

''ఆ! ఏనుగులా? ఎర్రిగాడేనా చెప్పేడు?''

''ఎర్రిగాడు పందుల్ని చూసి ఏనుగులనుకొని వుంటాడు..''


''పందులు గాదెహె .. ఏనుగులే..''

''మందుమీద పందులే ఏనుగుల్లా అన్తాయిరా..''

''మందెయ్యటానికి ఇంకా టయిముందెహె''

''ఏట్రా? వాగం.. శంఖం పట్టుకొస్తున్నావేటి? మనం జాతరకెళ్ళటం లేదు.. ఏనుగుల్ని తోలటానికి పోతున్నాం..''

''నా శంఖం పూరిస్తే దెబ్బతో ఏనుగులు ఎనక్కి పోవాల''



''అమ్మవారి గుడి దగ్గర నుంచి దివిటీలు తీసుకురండిరా.. అయి వెలిగిస్తే ఏనుగులు పారిపోతాయి.. తొందరగా పదండి''

కోలాహలం.. కేకలు.. అరుపులు. గంటల చప్పుళ్ళు.. హుర్రే.. ఉష్... ఉష్. టర్.. టర్.. ఏనుగుల ఘీంకారాలు.. డప్పుల దరువులు.. అంతా కోలాహలం..

''హమ్మయ్య.. ఎళ్ళిపోయాయిరా.. ఎకరం తోట తొక్కేసి పోయాయిరా.. అరేయ్ ఈరిగా.. రేపు లారీల పెట్టి, చెరుకు కొట్టి లోడు చేసెయ్యండిరా.. ఫేక్టరీకి తోలేద్దాం.. రాత్రికి కూలీల్ని బెత్తాయించు''

''అలాగేనండి..''

***

2007వ సంవత్సరం. డిశెంబరు నెల. విజయనగరం జిల్లా కలెక్టరు కార్యాలయం.

''కలెట్రుబాబూ.. మీరే కాపాడాల.. మా పొలాలన్నీ నాశనమయిపోయినాయి బాబూ..''

''పెతి పొద్దూ ఏనుగులు ఇరచకపడి పోతున్నాయి.. మా కంటిమీద కునుకులేదు బాబూ..''

''నాది ఆరెకరాల కొబ్బరితోట.. లేత తోట బాబూ.. ఇంకో ఏడాదిలో కాపు కొస్తుందని ఆశపడ్డాను. మాయదారి ఏనుగులు అంతా పీకేశాయి..''

''తాసిల్దారు బాబుతో అప్పుడే ఇరవై రోజులుగా మొరపెట్టుకుంటున్నాం.. ఆ బాబు దయతల్చలేదు. వందల ఎకరాలు నాశనమయిపోయాయి..''

''బాబూ.. కనికరించు కలెట్రుబాబూ.. ఆటి పీడమాకు వదిలించు...''

''ఇదిగో బాబూ.. మా పంతులు మేస్టగోరి చేత మా కష్టాలు, నష్టాలు అన్నీ 'అర్జీ' రాయించుకొచ్చినాం బాబూ.. ఈ కాయితం తవరు చదవండి..''

''రైతులారా.. మీ కష్టం నాకు అర్థమయింది.. గుమ్మలక్ష్మీపురం అవతల గ్రామాల్లోకి ప్రవేశించిన ఏనుగులు గిరిజన గ్రామాలు వదిలి ఇప్పుడు మైదానాలకూ విస్తరిస్తున్నాయి. మొత్తం పదహారు ఏనుగులు దారి తప్పి ఒరిస్సా అడవులనుండి వచ్చినట్లు నాకు రిపోర్టు అందింది. నేను అటవీ శాఖ అధికారులతో చర్చలు జరుపుతున్నా. రెండు రోజుల్లో మా రెవిన్యూ ఆఫీసర్లను మీ ఊళ్ళకు పంపిస్తాను.. పంటనష్టం బేరీజు వేస్తారు.. వెంటనే మీకు పరిహారం అందే ఏర్పాటు చేయిస్తాను. కొంచెం ఓపిక పట్టండి!..''

''... బాబూ! మరి, రేపటి సంగతేటి? ఆటిని ఎలా కాయాలా?.. అయి మడుసుల మీద కూడా పడిపోతున్నాయే?..''

''మీరు వాటిని రెచ్చగొట్టకండి.. శబ్దాలతో, అరుపులతో, దివిటీల వెలుగుతో తరిమెయ్యండి.. అవి ప్రమాదకర జంతువులు కావు.. నేను ఫారెస్టు ఆఫీసర్లతో మాట్లాడి వాటిని అడవుల్లోకి వెనక్కి తరిమేసే ఏర్పాటు తొందరలోనే చేయిస్తాను.. మీరు వెళ్లిరండి..''

''పదండ్రా.. పోదారి.. కలెట్రుబాబు ఆమీ ఇచ్చేడు కదా..''

''ఆయనా మనలాంటి మడిసే.. ఏనుగుల తరపున ఆయనేం ఆమీ ఇస్తాడ్రా..?''

''మన పొలాలు మనమే కాసుకోవాల..''

''సూద్దారి.. ఇంకోవారం.. ఆ తర్వాత ఏం చెయ్యాలో అదే చేద్దారి..''

''వోరం తరవాత ఏంచేస్తావొరే.. బూమిగాని బొక్కెట్టేసావేటి?..''

''మా అపోజిషనోళ్ళ సంగతి నీకు తెల్దు.. రస్తారోకోలు.. బంద్‌లు.. చేయిస్తే గవర్నమెంటు దిగి వస్తాది.. ఇంతకు ముందు మా పెబుత్వంలో ఎప్పుడయినా ఇలా ఏనుగులు వచ్చినాయేటి?''

''వొల్లకో వొరే! పెబుత్వం సంగతీ, పెజాస్వామ్యం సంగతీ ఆటికేటి ఎరుక?.. ఆటికి తిండి దొరక్క, నీళ్ళు దొరక్క అడివిలు వొగ్గేసి పొలాల మీద పడుతున్నాయి.. వల్లమాలిన రాజకీయం సెయ్యకొరేయ్..''

***

2008వ సంవత్సరం. ఫిబ్రవరి నెల. ఎన్.హెచ్.-5 (నేషనల్ హైవే - 5) శ్రీకాకుళం దగ్గరలోని రణస్థలం గ్రామం.

''ఎమ్మెల్యే డౌన్.. డౌన్..''

''గవర్నమెంటు దిగిపోవాలి.. దిగిపోవాలి!''

''ఏనుగుల్ని కాయలేని గవర్నమెంటు మనుషులనేం కాస్తుంది?..''

''పంటలకు నష్టపరిహారం వెంటనే అందించాలి!.. అందించాలి..''

''ఏనుగులు చంపేసిన గౌరయ్య కుటుంబానికి అయిదు లక్షలు వెంటనే చెల్లించాలి.. చెల్లించాలి..''

''అరేయ్.. ఆ లారీని ఎనక్కి తోసెయ్యండిరా..''

''బాబూ! కాస్త కోపరేట్ చేయండి.. స్కూటర్లు పక్కకు తీసెయ్యండి...''

''మా సమస్య తీరే వరకూ రోడ్డు మీద బళ్ళను నడవనివ్వం..''

''మా రాస్తారోకోకి మద్దతు ఇవ్వండి బాబూ..''

''ఎమ్మెల్యే.. డౌన్..డౌన్..''

''ఇలా రాస్తారోకోలు చేసి ట్రాఫిక్ అపెయ్యటం చట్ట విరుద్ధం.. మీరు ప్రశాంతంగా ప్రదర్శన చేసుకోండి.. కానీ బస్సుల్ని, లారీలను అడ్డగిస్తే మాత్రం అరెస్టు చేసి కేసులు పెట్టాల్సి వస్తుంది..''

''మీ డూటీ మీరు సెయ్యండి... మా పని మేం చేసుకుంటాం..''

''వీళ్లని వేన్ ఎక్కించండిరా..''

''మేం ఎక్కం.. ఎందుకెక్కాలా? మా హక్కుల కోసం మేం పోరాడుతున్నాం.. డిఎస్పీ డౌన్.. డౌన్.. డిఎస్పీ డౌన్ డౌన్!''

''పోలీసు జులుం నశించాలి.. నశించాలి''

''ప్రజలారా. నిశ్శబ్దంగా వుండండి.. మన ఎమ్మెల్యే గారు మాట్లాడతారు..''

''ఏం మాట్లాడతారయ్యా.. మూడు నెలలుగా మాట్లాడుతూనే వున్నారు..''

''మా కష్టాలు ఎవడు పట్టించుకున్నాడు?...''

''సోదరులారా.. దయచేసి నామాట వినండి.. ఏనుగుల దాడి నుండి మీకు త్వరలోనే రక్షణ కల్పిస్తాం.. ఒరిస్సా ఏనుగులకు మన కోస్తా జిల్లా చెరుకు, కొబ్బరి రుచి మహా నచ్చింది.. మన రాష్ట్రంతో వాటికి సంబంధం లేకపోయినా మన రైతులు నష్టపోతున్నారు.. ఏనుగులు ఇటు రాకుండా ఒరిస్సా సరిహద్దుల్లో చెరుకు తోటలు పెంచాలని నేను డిమాండ్ చేస్తున్నాను.. మన 'సిఎమ్' గార్ని ఒరిస్సా 'సిఎమ్'తో మాట్లాడమంటాను.. మీరు రాస్తారోకో విరమించండి.. మీకు చేతులెత్తి నమస్కరిస్తున్నా..''

''ఎమ్మెల్యే బాబుకీ జై.. ఎమ్మెల్యే బాబు.. వర్ధిల్లాలి!..''

***

2008వ సంవత్సరం. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ శీతాకాలం సమావేశాలు.

''అధ్యక్షా! ఏనుగుల దాడితో గత సంవత్సరం నుండి కోస్తా జిల్లాలు అతలాకుతలమయిపోతున్నాయి. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల రైతులకు కంటి మీద కునుకు లేదు.. గ్రామస్తులు గ్రామాలు వదిలి వెళ్ళిపోతున్నారు.. అప్పుడే ఎనిమిదిమంది వరకూ ఏనుగుల వాతబడి మరణించారు.. వందలాది ఎకరాల పొలాల్లో పంటలు నాశనమయిపోయాయి.. రైతులు నష్టపరిహారం అందక కుమిలిపోతున్నారు.. ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదు!.. అటవీశాఖా మంత్రి వెంటనే రాజీనామా చెయ్యాలని నేను కోరుతున్నాను..''

''అవును! వెంటనే రాజీనామా చెయ్యాలి!''

''అధ్యక్షా! అటవీ శాఖా మంత్రిగా, నన్ను సమాధానం చెప్పనివ్వండి!''

''చెప్పండి! ప్లీజ్! మీరందరూ నిశ్శబ్దంగా ఉండండి!''

''అధ్యక్షా! అవి నా పరిధి అడవుల్లోంచి రాలేదు! ఒరిస్సా అడవుల నుండి వచ్చాయి. కాబట్టి నేను రాజీనామా చేయక్కరలేదని మనవి చేస్తున్నాను..''

''హియర్.. హియర్..''

''అధ్యక్షా! 'ప్రభుత్వానికి చీమకుట్టినట్లయినా లేదు అని అపోజిషన్ ఎమ్మెల్యే గారు చేస్తున్న ఆరోపణలను నేను ఖండిస్తున్నాను.. ఇంతవరకూ ఏనుగుల్ని వెనక్కి పంపటానికి పదిహేను లక్షలు ఖర్చుపెట్టాం.. శిక్షణ పొందిన ఏనుగులను కేరళనుండి రప్పించి నాలుగు సార్లు వెనక్కు తరిమేశాం.. అయినా మళ్ళీ వస్తున్నాయి అవి! మరణించిన గౌరయ్య కుటుంబానికి లక్ష రూపాయిల పరిహారం ఇచ్చేం. ఇంకో పత్రికా ఫొటోగ్రాఫర్‌కు కూడా త్వరలోనే పరిహారం

కవిత

## 'లూ'నటిక్

మళ్ళీ
అమ్మ కడుపులో
పడుకున్నట్టుంటుంది
నాకు

పుస్తకం చేత పట్టుకని
లుంగీ మడచి కట్టుకుని
'లూ' లోకి వెళతాన్నేను
పుట్టలోకి పాములా కాదు
గుడ్డులోకి పిల్లలా.



లోపటికి వెళ్ళి
భూగోళాన్ని బయటకు నెట్టేసి
తలుపు ముయ్యగానే
నా లోపలి ద్వీపంలో నే దాక్కున్నట్టుంటుంది.

అశ్వత్థ వృక్షం క్రింద
గౌతమ బుద్ధుడిలా
'సీటు' మీద కూర్చుంటాన్నేను
నిర్మల చిత్తం, నిర్మమత్వం
నిమిషంలో నా వశమవుతాయి.

ప్రేవుల్లో భారం వదిలించుకుంటుంటే
భవసాగరాలూ బయటకు పోతాయి.

ఎంచక్కా
తల్లి పాలు తాగే పిల్లవాడిలా
పుస్తకం చదువు కుంటుంటాను.

–మల్లాప్రగడ రామారావు

చెల్లిస్తాం.. మిగిలిన మృతుల వివరాలు సేకరిస్తున్నాం.. పల్లె టూళ్ళలో రైతు సంఘాలు ఏర్పాటు చేశాం.. వాళ్లకి దివిటీలు, పొగబాంబులు, టపాసులు సమకూరుస్తున్నాం.. వాళ్ళకి ఆరులక్షల రూపాయలు పంపిణీ చేశాం''

''అధ్యక్షా! అవి రైతు సంఘాలు కాదు! పాలక ప్రభుత్వం వారి కార్యకర్తల సంఘాలు.. డబ్బంతా వాళ్ళకే అందింది అధ్యక్షా''

''ప్లీజ్.. మంత్రిగారిని మాట్లాడనివ్వండి''

''అధ్యక్షా! మేం లోగడ ఐదేళ్లు పాలించాం.. అప్పుడు ఒక్కసారయినా ఇలా ఏనుగులు వచ్చి పంటల్ని నాశనం చేయటం జరిగిందా? మంత్రిగార్ని చెప్పమనండి అధ్యక్షా.. చెప్పమనండి''

''అధ్యక్షా! అప్పుడు పంటలు పండితే కదా నాశనం చేయటానికి? వాళ్లు పాలించినంత కాలం కరువే రాజ్యమేలింది.. ఇంక ఏనుగులెందుకొస్తాయి?. .వాళ్ళ హయాంలో దోమలు వచ్చి బోదకాలు, డెంగ్యూ, చికెన్ గున్యాలు ఇచ్చి వెళ్ళాయి..''

''అధ్యక్షా! మంత్రిగారు సభని తప్పుదోవ పట్టిస్తున్నారు. మంత్రిగారి రాజీనామాని మేం డిమాండ్ చేస్తున్నాం..''

''అవును! రాజీనామా చెయ్యాలి''

''ప్లీజ్.. అలా వెల్‌లోనికి దూసుకు రావద్దు.. మీ సీట్ల వద్దకు వెళ్ళి కూర్చోండి.. ఆయన్ను మాట్లాడనివ్వండి.. ప్లీజ్.. దయచేసి వినండి.. ప్లీజ్.. ఒకే! సభను గంటసేపు వాయిదా వేస్తున్నాను!..''

***

మధ్య నిలబడి వున్న ఓ లుంగీ మనిషిని చూపించాడు. ''రండి'' అంటూ వడివడిగా మోటారు సైకిలు స్టాండు వేసి, ఈత తోపు వైపు నడిచేడు. నేను అతణ్ణి అనుసరించాను.

''దండాలుపెద్దా!'' అంటూ ఆ భారీ మనిషి దగ్గరకు వెళ్లి నమస్కరించేడు సర్పంచి. నేనూ నమస్కారం పెట్టాను.

''బాబూ! ఇలా వచ్చావేటి?'' అడిగేడు పెద్ద. అతని వంటి మీద లుంగీ తప్ప మరేం లేవు. మనిషి నల్లగా చింత మొద్దులా వున్నాడు. సర్పంచి మాట్లాడబోయే లోగానే, అతడు నావంక తిరిగి ''బాబూ! కొంచెం ఈతకల్లు పుచ్చుకుంటారా?'' అని అడిగేడు. అనుకోని ఈ అభ్యర్థనకు నేను తత్తరపడి ''అబ్బే! అలవాటు లేదండీ!'' అన్నాను.

''మా సర్పంచి బాబు తాగడులే! అందుకని మిమ్మల్ని అడిగేను'' అంటూ సర్పంచి వైపు తిరిగి ''చెప్పు బాబూ!'' అన్నాడు.

సర్పంచి నా గురించిన వివరాలు, నేను వచ్చిన పని వైనం చెప్పి ''మీ ఇంటికి బయలుదేరాం. కానీ దారిలోనే మీరు కనబడ్డారు'' అన్నాడు.

''బాబూ! మద్దేన్నం ఈ యేళయ్యేసరికి, నాకు ఓ ముంతెడు కల్లుండాలి. చెట్టు దగ్గరే తాగేస్తే కల్తీలుండవు. సరే.. ఈరిగాడు కల్లుదింపుతున్నాడు. పనికానిచ్చి అయిదు నిమిషాల్లో వచ్చేస్తాను.. మీరిద్దరూ ఆ మామిడి తోపులో కూర్చోండి'' అన్నాడు.

మేమిద్దరం కాస్త దూరంలో వున్న మామిడి తోటలోకి నడిచాం. తోటలో ఎంతో చల్లగా వుంది. సర్పంచి రెండు మామిడి కొమ్మలు తెంపి ''కండ చీమలు కుడితే దేవుడు

## జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఈ కథ పాఠకులకు ప్రత్యేకం

2009వ సంవత్సరం, జూన్ నెల.

ఏనుగుల సంచారం మీద వార్తా కథనం రాద్దామని, విషయ సేకరణకు, తెలుగుతల్లి పత్రిక తరఫున, సీతంపేట మండలంలోని కొత్తకోట గ్రామానికి వెళ్లాను. గ్రామ సర్పంచిని కలిశాను. ఆయన వయసులో చిన్నవాడే! నన్ను పత్రికా విలేఖరిగా పరిచయం చేసుకోగానే సాదరంగా ఆహ్వానించేడు. అతిథి మర్యాదలు జరిపేడు! నేను వచ్చిన పని అతనికి వివరించాను. ''నేనీ విషయంలో పెద్దగా సాయం చేయలేను.. కానీ, మీరు ఇంకో అయిదు మైళ్ళు ప్రయాణం చేయగలనంటే 'కింతలి పల్లి' అనే గిరిజన గ్రామానికి తీసుకు వెళ్తాను. అక్కడ గుంపా పెద్ద అనే ఒక గిరిజన నాయకుడున్నాడు. వయసు యనభయి వుంటుంది. స్వాతంత్ర్యం వచ్చేనాటికే గిరిజనుల్లో బియ్యే ప్యాసయిన వ్యక్తిగా పేరు తెచ్చుకున్నాడు. వ్యవసాయం చేసుకుంటూ కింతలిపల్లిలోనే స్థిరపడిపోయాడు. అతనికి అడవులమీద, ఈ జంతువుల మీద మంచి అవగాహన ఉంది. మీరు ఓపిక పడతానంటే నా మోటారు సైకిలుమీద తీసుకు వెళ్తాను'' అన్నాడు సర్పంచి.

''తప్పకుండా.. కానీ మీకు శ్రమ ఇస్తున్నా!'' అన్నాను.

''ఫరవాలేదు.. విశాఖపట్నంనుంచి వచ్చేరు.. ఆ మాత్రం సహాయం చెయ్యలేనా?'' అంటూ నన్ను మోటారు సైకిలు మీద ఎక్కించుకుని బయలుదేరాడు.

సన్నని కాలిబాటల మీద నుండీ, పొలంగట్ల మీద నుండీ, బండిని అతి చాకచక్యంగా నడిపిస్తున్నాడు. ఓ నాలుగుమైళ్ళు వెళ్ళేక బ్రేకు వేసి బండి ఆపాడు.

''అదిగో.. అతడే గుంపా పెద్ద!'' అంటూ ఈత తోపు

కన్పిస్తాడు.. అసలే పట్నం బాబులు మీరు'' అంటూ నేల మీద వాటితో శుభ్రం చేశాడు. ఇద్దరం చెట్టు మొదలును ఆనుకోని కూలబడ్డాం.

''పెద్దకు ఈ గ్రామాల్లో చాలా మంచిపేరుంది. ఇతణ్ణి దేవుళ్లా చూసుకుంటారు. రోజూ మా ఊరి నుండి తెలుగు, ఇంగ్లీషు పేపర్లు రప్పించుకుని చదువుతాడు. 'నేషనల్ జియోగ్రాఫిక్ చానెల్' కోసం డిష్ ఆంటెన్నా పెట్టించుకున్నాడు. మనిషికి మంచి నాలెజ్జి ఉంది..'' అంటూ పెద్ద గురించి చెప్పేడు సర్పంచి. అయిదు నిమిషాలలో, మోచేత్తో మూతి తుడుచుకుంటూ వచ్చాడు పెద్ద. ఓ తాటాకు తెచ్చుకుని మా ఎదుట వేసుకుని దానిమీద కూలబడ్డాడు. సర్పంచి నా వైపు తిరిగి ''మీకేం కావాలో పెద్దగార్ని అడగండి. ఆయనకి ఈ ప్రాంతాల మీద మంచి పట్టుంది. ఈ వూళ్ళన్నటికీ ఆయనే పెద్ద దిక్కు!'' అన్నాడు.

పెద్ద చిన్నగా నవ్వుతూ ''బాబూ! పల్లెటూళ్ళ కుర్రాళ్ళకి ఇంకా పెద్దోళ్ళ మీద గౌరవాలు తగ్గలేదు. అందుకే ఆయన అలా చెబుతున్నాడు'' అన్నాడు.

''పెద్దగారూ! నేను 'తెలుగుతల్లి' పత్రికా విలేఖరిని! సుమారు గత రెండు సంవత్సరాలుగా ఏనుగులు అడవుల నుండి వచ్చేసి, ఇక్కడ నానా గొడవ చేస్తున్నాయి. పంటల్ని నాశనం చేస్తున్నాయి. మనుషుల్ని చంపేస్తున్నాయి. అవి మనమీద ఎందుకు ఇలా దాడి చేస్తున్నాయి?'' అని అడిగేను.

నేను మాటలు ఆపగానే, పడీ పడీ నవ్వేశాడు పెద్దగారు.

తరువాత నవ్వునాపుకుంటూ ''ఏటి బాబూ సెప్పేవు? అయి మన మీద దాడి చేస్తన్నాయా?'' అన్నాడు.

నేను బిత్తర పోయాను. ''దాడి చేస్తున్నాయి కదా, మరి!'' అన్నాను మెల్లగా.

''ఏం దాడి చేశాయట?'' తాపీగా అడిగేడు పెద్ద.

''అదేమిటండీ! ఏనుగుల గుంపు 2007 అక్టోబరులో ఒరిస్సాలోని లఖేరీ అడవుల నుండి వంశధార నదిని దాటి, మన విజయనగరం జిల్లా గుమ్మలక్ష్మీపురం దగ్గరకి వచ్చేయి. మీకూ తెలిసే వుంటుంది. తరువాత విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో తిరుగాడుతూనే వున్నాయి. పంటలను తొక్కేశాయి. మనుషులను చంపేశాయి! కేరళ నుండి ఏనుగులను రప్పించి, వాటి సాయంతో వెనక్కు తరమాలని, ప్రభుత్వం ప్రయత్నించింది. వంశధారనదికి వరదలు రావటం వలన, అది సాధ్య పడలేదు. వెనక్కు తరిమే ప్రయత్నంలో, ఒక ఏనుగు గాయపడి చని పోయింది కూడా! సుమారు అరవై గ్రామాల్లో ప్రజలు, వాటి ఉనికికే భయపడిపోతున్నారు. ఇదంతా ఏమిటి మరి? అవి మన మీద దాడి చేయటం కాదా?'' ఆవేశంగా అన్నాను. నేను మాట్లాడుతూ వుంటే, నా వంకే నిశితంగా చూస్తున్నాడు పెద్ద. కొంచెంసేపు ఆగి అన్నాడు పెద్ద ''బాబూ! మీరు పత్రికల వాళ్ళు! ఏం రాసినా, రెండు వేపులా ఆలోచించి రాయాలి. మీరు ఒకవేపే మాట్లాడుతున్నారు. ఏనుగులు మనమీద దాడి చేశాయంటున్నారు. అవునా?'' పెద్ద ఏం చెప్పదలుచుకున్నాడో అర్థం కాక మౌనంగా వుండిపో



### తమన్నాపై షాహిద్ కన్ను?

తన తరువాతి సినిమాలో హీరోయిన్ కోసం దక్షిణాదిన జల్లెడ వేసి వెతుకుతున్న బాలీవుడ్ హీరో షాహిద్ కపూర్ కన్ను తమన్నాపై పడిందట! తమన్నా నటన కన్నా, ఆమె అందచందాలు షాహిద్‌కి తెగ నచ్చేసాయట! దాంతో తన తరువాతి చిత్రంలో తమన్నానే బుక్ చేయాలని నిర్మాతకి ఆర్డర్ వేసేశాడట! ఇక తమన్నా విషయానికొస్తే... బాలీవుడ్ మీద ఎంతో కాలంగా ఓ కన్ను వేసి ఉంచిన తమన్నా అనుకోని ఈ అదృష్టానికి తెగ డ్యాన్స్ చేసేస్తోందట! కాకపోతే ఆ సినిమా ఎప్పుడు మొదలవుతుందనేదే ఎవరికీ అర్థం కాని విషయం! కోలీవుడ్‌లో అనుష్క పోటీ నుంచి ఎలా తప్పించుకోవాలా? అని తెగ మథనపడిపోతున్న తమన్నాకు మంచి అవకాశమే చిక్కిందని కోలీవుడ్ వర్గాలు అంటున్నాయి.

యాను! మళ్ళీ పెద్ద అందుకున్నాడు. ''బాబూ నేనీ గ్రామంలో అరవై సంవత్సరాలుగా వుంటున్నాను. ఏనుగులు ఊళ్ళోకి రావటం నేనెప్పుడూ చూడలేదు. కానీ ఇప్పుడొస్తున్నాయి! ఎందుకని? బాబూ! అయిదు సంవత్సరాల కిందటే, మహారాష్ట్రలోకి ఏనుగులు వచ్చి ఊళ్ళలో పడ్డ సంగతి మీకు తెలుసా?'' అని ఆగేడు.

''తెలియదు'' అన్నాను.


''కొల్లాపూర్ జిల్లా 'కాళీవాడీ', 'చాంద్ఘడ్' మీదకు గుంపులుగా ఏనుగులు వచ్చిపడ్డాయి. ఎక్కడనుంచి? కర్ణాటకలోని పశ్చిమకనుమల అడవుల్లోంచి! తరవాత 'రాధానగరి', 'బుదార్ఘుడ్'కి విస్తరించాయి. ఆ తర్వాత 'చాంద్ఘర్', 'గడహింగ్లాజ్' మొదలయిన ఊళ్ళకి వెళ్ళేయి. ఎందుకని? భూమ్మీద జనం పెరిగి పోతావుంటే, తిండి గింజల కోసం యవసాయానికి భూమి దొరక్క, మనుసులు, అడవుల మీద పడి పోతున్నారు! అడవుల అంచుల్లోకి వెళ్ళి భూమి దున్నటం మొదలు పెట్టేరు. దీనికి తోడు అక్కడ 'బోరులు' వేసుకోవటానికి కర్ణాటక ప్రభుత్వం వారికి విపరీతంగా 'సబ్సిడీలు' ఇచ్చింది. దాంతో అడవి అంచులో 'బోర్లు' తవ్వేశారు. అడవుల్లోని కొండవూటల నీళ్ళన్నీ, బోర్ల ద్వారా నేల లోంచి లాగేసి, వ్యవసాయానికి మళ్ళించే వారు. కొండగెడ్డలు, చెరువులు అన్నీ ఒట్టిపోయాయి! జంతువులకి తాగటానికి నీళ్ళు కరువయ్యాయి! నీళ్ళను వెదుక్కుంటూ ఏనుగులు జింకలు లాంటివన్నీ అడవి వదలి అంచులకు వచ్చేశాయి! వాటికి చెరుకుతోటలు, వేరుశెనగ పంట పొలాలు కనిపించేయి. తినటం మరిగాయి! అవి వెనక్కి ఎందుకుపోవాలా? మైదానాల్లో కుదురుకుపోయాయి. అడవి అంచుల్లో గత అయిదారు సంవత్సరాలుగా లక్ష జనాభా పెరిగింది. రెండు లక్షల పశువులు పెరిగాయి. అవి అడవుల్లోకి గడ్డికివెళ్ళేయి. గడ్డితో బాటు ఆకులలములూ మేయటం ప్రారంభించేయి. అలా అడవి జంతువుల ఆహారం పశువులకు బదిలీ అయిపోయింది! ఇంకోవిషయం - ఏనుగులెప్పుడూ అడవి మధ్యలో వుండవు! అడవి అంచులభాగంలో, ఒక వలయంలో, అవి తిరుగాడుతాయి! మన నగరాలకి 'రింగు రోడ్లు' వున్నాయి చూడండి! అలాగన్నమాట! అడవి చుట్టూ ప్రాంతంలో 'ఎలిఫెంట్ కారిడార్' ఏర్పాటు చేసుకుంటాయవి. ఆ కారిడార్లోనికి పశువులు, వాటిని తోలటానికి, మనుషులు, చొరబడి పోతున్నారు! ఏనుగులకు తిండీ, నీరు కరువై జనావాసాల్లోకి వచ్చేస్తున్నాయి. గత అయిదు సంవత్సరాలుగా కర్ణాటక, మహారాష్ట్ర సరిహద్దు అడవుల్లో జరిగింది అదే! ఇప్పుడు అదే మన ఒరిస్సా, ఆంధ్రా సరిహద్దుల్లోనూ జరుగుతోంది''. అనర్గళంగా మాట్లాడేడు పెద్ద. మంత్రముగ్ధునిలా వింటూ వుండిపోయాను.

కొంతసేపు మౌనం తర్వాత మళ్ళీ ఆరంభించేడు పెద్ద ''బాబూ... ఏనుగులు బెదిరిపోయి అడవి బయటకు ఎందుకొచ్చేస్తున్నాయో ఇంకా కారణాలు చెబుతాను వినండి! అడవుల్లోకి వెళ్ళి కలపకోసం చెట్లు నరికేస్తున్నాం. ఆ పని ఏమైనా సద్దులేకుండా చేసుకుంటున్నామా? గొడ్డళ్ళతో దాహంతీరక, 'బుల్డోజర్లు', 'ప్రొక్లెయిన్లు' పట్టుకువెళ్ళి ప్రళయ శబ్దాలతో, వృక్షాలను పెకలించేస్తున్నాం. తరువాత లారీలు, ట్రయిలర్లు పగలనక రాత్రనక చెవులు హోరెత్తించేలా రొదచేస్తూ అడవుల్లోంచి ఆ కలపను మోసుకొచ్చి, పట్టణాలకు సరఫరా చేస్తున్నాయి. బాక్సయిట్ దొరుకుతుందనో, ఇనపరాయి దొరుకుతుందనో, కొండల్ని 'డైనమెట్లు' పెట్టి పేల్చేస్తున్నాం. భారీ'క్రేన్లు' తీసికెళ్ళి వాటితో ఆ బుగ్గిని 'డంపర్ల'లోకి 'లోడ్' చేసి పట్టుకొచ్చేస్తున్నాం. రంగురాళ్ళ కోసం రాత్రనక పగలనక 'జనరేటర్లు' పెట్టుకుని, గుట్టలు తవ్వేసి జల్లెడ పడ్డేసి, రాళ్ళేరు కుంటున్నాం. ఇవన్నీ తెచ్చుకోటానికి పెద్దశబ్దాలతో రోడ్లు వేసేస్తున్నాం. అడవి గుండా 'కరెంటు ట్రాన్స్మిషన్ టవర్లు' వెయ్యటానికి కొండలనూ గుట్టలనూ ఆక్రమించేస్తున్నాం. అడవుల్లో నక్సలైట్లు పోలీసుల నుండి తప్పించుకోటానికి అడవి నిండా 'మైన్స్' పాతేస్తున్నారు. ఏది ఎప్పుడు గుండెలదిరేలా పేలుతుందో తెలీదు! అడవిలో ఏదో ఒక మూల 'బకెట్ బాంబు' పేలని రోజంటూ వుండదు. పోలీసుల ఎన్కౌంటర్ల తుపాకీ శబ్దాలు, '47 రైఫిలు' శబ్దాలు సరేసరి! ఈ శబ్దాలన్నిటికీ భయపడి మైదానాల్లోకి వచ్చేస్తున్న ఏనుగులు, మనంచేసే డప్పుల చప్పుళ్ళకీ, అరుపులకూ భయపడి వెనక్కిపోతాయా బాబూ! చెప్పండి! ఇంకో వేపు కరక్కాయలకీ, మరో కాయలకీ కొండలకి నిప్పెట్టేస్తున్నాం వ్యవసాయానికి అడవి ఎకరం భూమి దొరక్క.. ఇంకేం చేయటం చేతకాక మా గిరిజనులు కొండలుకాల్చేసి, సదునుచేసి, పోడు వ్యవసాయం చేస్తున్నారు. కారుచిచ్చులా రాత్రనక పగలనక, అడవి అంటుకుని మండి పోతూవుంటే, ఆ మంటలకి జడిసి వచ్చేసిన ఏనుగులు దివిటీలకీ, 'సెర్చి లైట్ల'కీ బెదిరి ఎనక్కుపోతాయా బాబూ! చెప్పండి! ఇప్పుడు చెప్పండి బాబూ! ఏనుగులు వచ్చి మనమీద దాడి చేస్తున్నాయా? మనం వెళ్ళి ఆటి మీద దాడి చేస్తున్నామా? నిదానంగా ఆలోచించి మరీ చెప్పండి'' వాగ్ధాటి ఆపేడు పెద్ద. నాకు మైకం కమ్మినట్లయింది. ఏం చెప్పాలో కొంతసేపు తోచలేదు. తర్వాత మెల్లగా అన్నాను. ''మనకి కలప కావాలి! కరెంటు కావాలి! ఖనిజాలు కావాలి! కరక్కాయలు కావాలి! వీటన్నిటి కోసం అడవుల మీదే ఆధారపడ్డాడు మనిషి - కాదంటారా?''

''ఎందుకు కాదంటాను? మరి, ఈ అటవీ చట్టాలెందుకు? అడవులకి కాపలాకోసం 'ఫారెస్టు రేంజర్లు' ఎందుకు? అడవులకో మంత్రి గారెందుకు? అడవిలో ఆరొందల ఎకరాలు ఇస్తామంటారు.. దాని బదులు ఇంకెక్కడో మైదానంలో, ఆరొందల ఎకరాలు ఇస్తామంటారు? ఇలా చేస్తూపోతే, అడవులు ఎలా మిగుల్తాయి? 'ఏనుగులు ఎందుకు దాడి చేస్తున్నాయి?' అంటూ మీరు అడిగేరే! ఆ ప్రశ్నకి ఒక్క ముక్కలో జవాబు చెబుతాను. 'మనిషి!' ఆడి దురాశ! ఈ చెట్లకీ చేమలకీ, పుట్టలకీ, గుట్టలకీ, నేలకీ, నింగికీ, జంతువులకీ పక్షులకీ పువ్వులకీ, పండ్లకీ... మొత్తం ఈ బూదేవి అంతటికీ ఒక్కడే ఒక్క దుర్మార్గపు శత్రువు... వాడే! మనిషి! బూదేవిని చుట్టచుట్టి సముద్రంలోకి ఇసిరేసిన ఇరణ్యాక్షుడు కంటే దుర్మార్గుడు ఈ మనిషి బాబూ! మనిషికి దురాశలావయిపోతోంది. 'ఈ అడివిలన్నీ నావే! ఈ సంపదంతా నాదే! ఈ నదులన్నీనావే, దానిలోని నీళ్ళన్నీ నావే! ఈ భూఁవంతా నాదే, దానిలోని సంపదలన్నీ నావే' అనే దురాశ! అన్నిటినీ చుట్టబెట్టిమింగెయ్యాలన్న తాపత్రయం! మన బిడ్డలకీ, వాళ్ళబిడ్డలకీ ఇంకా ముందు తరంలో రాబోయే వాళ్ళవాళ్ళ బిడ్డలకీ, ఇంకా వాళ్ళవాళ్ళ మనవళ్ళకీ, ఏమీ మిగల్చకుండా, అంతా తానే కడుపు నిండా కూరేసుకోవాలన్న దురాశ! ఈ మనిషి దాహం తగ్గకపోతే, ఈ మనిషి తీరు మారకపోతే; ఇలా ఏనుగులు వచ్చి పడతానే వుంటాయి!

ఈ యేళ ఏనుగులు, తరవాత సావకుండా మిగిలి వుంటే - పులులు, సింహాలు కూడా వచ్చి పడతాయి బాబూ! ఇలా అడవుల మీద మనిషి దురాక్రమణ చేస్తూ పోతూవుంటే, ఈ జంతువుల్నీ, పక్షుల్నీ మన మునిమనవళ్ళు బొమ్మల్లోనో, ఇంటర్నెట్లోనో చూసుకోవాలిగానీ బతికున్న వాటిని చూడలేరు బాబూ! ప్రకృతి మనిషికి ఇచ్చిన స్తన్యం అడవి తల్లి బాబూ! దాని రొమ్ముమీదే గుద్దుతున్నాడు మనిషి! కీలెరిగి వాత పెట్టమన్నారు మన పెద్దలు! నొప్పి ఓ కీలు దగ్గర వుంటే వాత మరో కీలు దగ్గరపెడితే నొప్పి తగ్గుద్దాబాబూ! ఓ నాయకుడు ఏనుగుల్ని కాయ టానికి 'సోలార్ ఫెన్సింగు' వేయిస్తానంటాడు. మరో నాయకుడు పంటలకి భీమా చేయిస్తానంటాడు. మరొకడు పేల్చటానికి టపాకాయలు, ఔట్లు పంచిపెడతానంటాడు. ఆఫీసర్లయితే ఆళ్ళ తెలివంతా ఉపయోగించి అడవిచుట్టూ కందకాలు తవ్వించెయ్య మంటారు. అయి వచ్చి మనమీద పడితే ఎలా వెనక్కి పంపించాలనే మనం గింజుకుంటున్నాం కానీ, 'అవి ఎందుకు వస్తున్నాయి? అందుకు కారణం ఏమిటి? ముందు ముందు రాకుండా ఆపాలంటే, ఏం జాగ్రత్తలు తీసుకోవాలి?' అని ఒక్కరూ ఆలోచన చెయ్యటం లేదు! ఆటిజోలికి మనం వెళ్ళకుండా వుంటే, అవి మనజోలికి రావు!! కాదంటారా? ఆలోచించి మరీ రాయండి బాబూ! ఏనుగులు మన మీద దాడి చేస్తున్నాయా? వాటి మీద మనం దాడి చేస్తున్నామా?'' అంటూ మాట్లాడటం ముగించాడు. అతని ఎర్రని కళ్ళలో, చిక్కటి నీటి జాడలు!! రెండు చేతులూ ఎత్తి, పెద్దకు నమస్కరించేను. కృతజ్ఞతలు చెప్పి ఇద్దరం ఆయన నుండి శెలవు తీసుకుని బయలుదేరాం!

❑




రచయిత ఫోన్ నెం: 0891-2790109